**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు — జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు — మండల రిపోర్టర్‌లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :

8328649322, 9398236146.



TGTEL/25/A0977

# తొవ్వ

స్వాగతం

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 325 | బుధవారం 02-07-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.


## 'సిగాచి' ప్రమాదం కలచివేసింది: కవిత



**పటాన్‌చెరు, జులై 1:** సిగాచి పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో గాయపడిన వారిని ఎమ్మెల్సీ కవిత మంగళవారం పరామర్శించారు. పటాన్‌చెరులోని ధ్రువ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులతో మాట్లాడారు. డాక్టర్లను కలిసి బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. దారుణమైన ప్రమాదంలో కార్మికులు, ఉద్యోగులు చనిపోవడం తనను తీవ్రంగా కలచివేసిందని కవిత అన్నారు. ప్రభుత్వం బాధితులకు సంపూర్ణ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వారికి మెరుగైన వైద్యం అందించి, కోలుకునేవరకు వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునే బాధ్యతను తీసుకోవాలన్నారు. ఈ తరహా ప్రమాదాలు జరగకుండా అధికారులు, ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రమాదంలో చనిపోయిన వారికి కవిత ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.



# మృతుల కుటుంబాలకు
# రూ.కోటి ఆర్థిక సహాయం

## ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**సిగాచి ఫార్మాను సందర్శించిన సీఎం,మంత్రులు**

**పరిశ్రమలో రాష్ట్రస్థాయి ఉన్నత అధికారులతో సమీక్ష**

**ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశం**

**సంగారెడ్డి, జులై 1 :** భారీ అగ్ని ప్రమాదం సంభవించిన ఇస్నాపూర్ మండలం పాశ మైలారం పారిశ్రామిక వాడలోని సిగాచి ఫార్మా పరిశ్రమను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సందర్శించారు. భారీ అగ్ని ప్రమాదం జరిగిన సిగాచి పరిశ్రమలో ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పరిశ్రమ ఆవరణలో రాష్ట్రస్థాయి ఉన్నత అధికారులతో సమీక్ష నిర్వహించారు.అనంతరం మీడియాతో మాట్లాడారు. ప్రమాదానికి గల కారణాలను వెలికి తీయడం కోసం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో ఉన్నత స్థాయి అధికారులతో కమిటీ ఏర్పాటు చేసినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. కమిటీ నివేదిక ఆధారంగా ప్రమాదానికి గల కారణమైన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇలాంటి సంఘటనలు ఇతర పరిశ్రమలలో జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధ్యయనం కోసం కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు కమిటీ నివేదిక ఆధారంగా రాష్ట్రంలోని అన్ని పరిశ్రమలలో పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. నిరంతరం అధికారుల బృందం పరిశ్రమలను తనిఖీ చేయాలని ప్రమాదం జరిగే అవకాశం ఉన్నచోట జాగ్రత్త చర్యలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పరిశ్రమలు ఫైర్ సేఫ్టీ శాఖల అధికారులను ఆదేశించారు. పరిశ్రమల్లో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన మృతుల



కుటుంబాలకు ప్రభుత్వం, పరిశ్రమల యాజమాన్యంతో కలిసి రూ.కోటి రూపాయల ఆర్థిక సహాయం అందజేసేలా చూస్తామని హామీ ఇచ్చారు.

# ట్రోల్స్ కాదు.. దమ్ముంటే నేరుగా రండి!

**మీరనుకుంటున్నట్లు సౌమ్యుణ్ని కాను.. విద్యార్థుల కోసం 14 సార్లు జైలుకు వెళ్లొచ్చా**

**కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు సవాల్**

**పార్టీని అధికారంలోకి తేవడమే లక్ష్యంగా పనిచేయాలని శ్రేణులకు పిలుపు**

**కాంగ్రెస్ నేతలకు బీజేపీ అధ్యక్షుడిపై వ్యాఖ్యలు చేసే అర్హత లేదు: కిషన్‌రెడ్డి**

**రాంచందర్‌రావు మిస్సైల్.. ఆయన చరిత్ర వింటే కన్నీళ్లొస్తాయ్: బండి సంజయ్**

**అందరి ఆమోదంతో రాంచందర్‌రావు ఎన్నిక: ఎంపీ ఈటల రాజేందర్**




**హైదరాబాద్, జులై1:** విద్యార్థులు, న్యాయవాదుల కోసం గతంలో పోరాటాలు చేశానని.. ఇప్పుడు రాష్ట్ర ప్రజల కోసం పోరాటం చేస్తానని రాష్ట్ర బీజేపీ నూతన అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు అన్నారు. దూకుడంటే చొక్కా గుండీలు విప్పడం కాదని, నమ్మిన సిద్ధాంతం కోసం త్యాగాలు చేయడమని చెప్పారు. "మీరు అనుకుంటున్నట్లు నేను సౌమ్యుణ్ని కాను. ఉస్మానియా క్యాంపస్‌లో ఉన్నప్పుడు విద్యార్థుల కోసం 14 సార్లు జైలుకు వెళ్లొచ్చా. పోలీసుల లాఠీ దెబ్బలు తిన్నా. జితేందర్‌రెడ్డిని హత్య చేసిన నక్సలైట్లను అరెస్టు చేయాలని నాడు అసెంబ్లీ ముందు ధర్నా చేశా. అప్పుడే లాఠీచార్జిలో నా చెయ్యి విరిగింది. సోషల్ మీడియాలో ట్రోల్ చెయ్యడం కాదు.. దమ్ముంటే ఎదురుగా వచ్చి పోరాడాలి" అని కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలకు రాంచందర్‌రావు సవాలు విసిరారు. ఆ పార్టీల నేతలకు దమ్ము లేదు కాబట్టే పేరు లేని పేపర్లు పెట్టి, సోషల్ మీడియాలో సర్క్యులేట్ చేస్తున్నారని ఆరోపించారు. తప్పుడు ప్రచారం చేసిన వారిపై కేసులు పెట్టి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు తప్పుడు వార్తల ప్రచారం కోసం సోషల్ మీడియా యూనివర్సిటీలే పెట్టుకున్నాయని ధ్వజమెత్తారు. మంగళవారం మన్నెగూడలో జరిగిన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కేంద్ర మంత్రి శోభా కరంద్లాజే రాంచందర్‌రావుకు నియామక పత్రం అందజేశారు. ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. అనంతరం పార్టీ అధ్యక్షుడి హోదాలో రాంచందర్‌రావు తొలి ప్రసంగం చేశారు. బీజేపీ అధికారంలోకి వస్తేనే ప్రజాస్వామ్య, వికసిత తెలంగాణ సాధ్యమని అన్నారు. బీజేపీ అధికారంలోకి రావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బలాన్ని పెంచుకుందామని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీలో అందరితో చర్చించి తీసుకున్న నిర్ణయాలనే అమలు చేస్తామని చెప్పారు. నాడు నక్సలైట్లకు ఎదురొడ్డి పోరాడడం వల్లే నేడు ఓయూ, కేయూలు ఏబీవీపీకి అడ్డాలుగా ఉన్నాయని తెలిపారు. గోల్కొండ కోటపై కాషాయ జెండా ఎగరవేయాలంటే ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు.

# బీఆర్ఎస్ హయాంలో బనకచర్ల ఊసేలేదు



**అవగాహన లేని సీఎం ఉండటం తెలంగాణ దౌర్భాగ్యం**

**కాంగ్రెసను మేమే నిద్రలేపాం : మాజీ మంత్రి హరీశ్‌రావు**

**హైదరాబాద్, జూలై 1:** తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రస్తావనేరాని బనకచర్ల ప్రాజెక్టు, ఇప్పుడు ఎవరి అండ చూసుకుని ముందుకు వచ్చిందో తెలంగాణ ప్రజలకు తెలియదా? అని మాజీమంత్రి హరీశ్‌రావు నిలదీశారు. తమ హయాంలోనే ప్రాజెక్టుకు సహకరించామంటూ సీఎం చెబుతున్నవన్నీ అబద్ధాలేనని పేర్కొన్నారు. ఏపీ ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా ఈ ప్రాజెక్టు నిర్మాణానికి సిద్ధమైతే.. కాంగ్రెసను నిద్రలేపింది తామేనని, బీఆర్ఎస్ చేసిన పోరాటం వల్లే బనకచర్లకు పర్యావరణ అనుమతులు లభించలేదని మంగళవారం ఎక్స్‌వేదికగా ఆయన తెలిపారు. రాష్ట్ర సాగు నీటి ప్రయోజనాల దృష్ట్యా.. అపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటుచేయాలని సీఎం ఎందుకు డిమాండ్ చేయడంలేదని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు పట్ల రేవంత్‌రెడ్డి చూపుతున్న గురు భక్తికి ఇది నిదర్శనం కాదా?.. దీనిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# విద్యార్థుల హెల్త్ ప్రొఫైల్ రూపొందించాలి

**అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలు**



**హైదరాబాద్, జూలై 1:** సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల్లోని విద్యార్థులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, హెల్త్ ప్రొఫైల్ రూపొందించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి మంగళవారం ఆయన ప్రజాభవన్‌లో సమీక్ష నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారుల (డీఎం అండ్ హెచ్‌వో)తో కలెక్టర్లు సమన్వయం చేసుకుని విద్యార్థుల హెల్త్ ప్రొఫైల్ కార్డులను రూపొందించాలని డిప్యూటీ సీఎం చెప్పారు. సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో అధికారుల పర్యటన, సమీక్షపై పకడ్బందీ క్యాలెండర్‌ను తయారు చేయాలని చెప్పారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న హాస్టళ్లపై నివేదికను రూపొందించాలన్నారు. గురుకుల విద్యాలయాల భవనాలపై సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు, విద్యుత్తు అవసరాలను తీర్చేందుకు అవసరమైన ప్రణాళికను తయారు చేయాలన్నారు. సమావేశంలో ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఎస్సీ గురుకుల విద్యాలయాల కార్యదర్శి అలుగు వర్షిణి తదితరులు పాల్గొన్నారు.

# మస్క్‌ను అమెరికా నుంచి పంపించేస్తాం!

- ప్రభుత్వ సబ్సిడీలు లేకుంటే మస్క్ తన దుకాణం మూసుకోవాల్సిందే
- తిరిగి దక్షిణాఫ్రికాకు పోవాల్సిందే
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరికలు
- 'సూటిగా చెబుతున్నా.. సబ్సిడీలు వెంటనే తొలగించండి' అంటూ మస్క్ ప్రతి సవాల్
- రిపబ్లికన్ పార్టీని పందుల పార్టీ అంటూ మండిపాటు.. కొత్త పార్టీ పెడతానని వెల్లడి



**వాషింగ్టన్, జూలై 1:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రపంచ కుబేరుడు ఈలాన్ మస్క్ మధ్య భేదాభిప్రాయాలు మరింతగా ముదిరాయి. మరోసారి ఒకరిపై ఒకరు బహిరంగంగా తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించుకున్నారు. "చరిత్రలోనే ఎవరూ పొందలేనంతగా మస్క్ సబ్సిడీలు పొందుతున్నారు. ఈ సబ్సిడీలే లేకుంటే రాకెట్ ప్రయోగాలు ఉండవు, శాటిలైట్లు ఉండవు, ఎలక్ట్రిక్ కార్ల ఉత్పత్తి ఉండదు. ఎలాన్ మస్క్ తన దుకాణం మూసుకుని సొంత ప్రాంతం దక్షిణాఫ్రికాకు తిరిగి వెళ్లిపోవాల్సిందే. అమెరికాకు ఎంతో సంపద మిగులుతుంది" అని ట్రంప్ తన సొంత సోషల్ మీడియా 'ట్రూత్'లో పోస్టు పెట్టారు. ప్రభుత్వ ఖర్చులను నియంత్రించే 'డోగె' విభాగం ఎలాన్ మస్క్‌కు అందుతున్న సబ్సిడీల వ్యవహారంపై దృష్టిసారించాలని సూచించారు. 'ట్రంప్‌ను దేశం నుంచి వెళ్లగొట్టే ఆలోచన ఏదైనా ఉందా?' అని మీడియా ప్రశ్నించగా.. 'ఇప్పటికైతే తెలియదు. కానీ ఈ అంశంపై మేం దృష్టిపెట్టాల్సి ఉంది' అని ట్రంప్ వ్యాఖ్యానించారు. నిజానికి అమెరికా ప్రభుత్వ ఖర్చులను, సబ్సిడీలను తగ్గించేందుకు ఉద్దేశించిన 'బిగ్ బ్యూటీఫుల్ బిల్లు'ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ఎలాన్ మస్క్.. దానికి మద్దతిచ్చే ప్రజాప్రతినిధుల పదవులు ఊడగొడతానని ఇంతకుముందే హెచ్చరించారు. ఈ నేపథ్యంలోనే ఎలాన్ మస్క్ కంపెనీలు టెస్లా, స్పేస్ ఎక్స్‌లకు అందే సబ్సిడీల అంశాన్ని ట్రంప్ లేవనెత్తారు. దీనిపై ఎలాన్ మస్క్ గట్టిగానే సమాధానమిచ్చారు. "నేను సూటిగా చెబుతున్నాను. వెంటనే సబ్సిడీలన్నింటికీ కోత పెట్టేసుకోండి" అని ఎక్స్‌లో పోస్టు చేశారు. తాను కొత్త పార్టీ పెట్టబోతున్నానని మరోసారి ప్రకటించారు. "ఇప్పుడు మన దేశం ఏక పార్టీ పాలన ఉంది. అదో పందుల పార్టీ. ఇప్పుడు దేశంలో ప్రజా సంక్షేమాన్ని నిజంగా పట్టించుకునే కొత్త రాజకీయ పార్టీ రావాల్సిన సమయం ఆసన్నమైంది" అని మస్క్ పేర్కొన్నారు.

# రేవంత్‌రెడ్డీ.. చెరువుల్లో కట్టిన మీ నేతల ఇళ్లు కనబడటం లేదా?

**తెలంగాణలో అప్రకటిత ఎమర్జెన్సీ రాహుల్ గాంధీకి కనబడటం లేదా?: కేటీఆర్**



**హైదరాబాద్, జూలై 1:** "చెరువుల పరిసరాల్లో ఇళ్లు కట్టారంటూ పేదల ఇళ్లు కూలుస్తున్న నీకు.. అదే చెరువుల్లో మీ పార్టీ నేతలు అక్రమంగా కట్టిన భవంతులు కనబడటం లేదా.. మిస్టర్ రేవంత్‌రెడ్డి.." అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మంగళవారం ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. "కొడంగల్‌లో రెడ్డికుంటని పూడ్చేసి.. నువ్ మహల్ కట్టొచ్చు.. మీ అన్న తిరుపతిరెడ్డికి దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్‌లో ఇల్లు ఉండొచ్చు.. మీ రెవెన్యూ మంత్రి హిమాయత్ సాగర్‌లో ప్యాలెసలు కట్టొచ్చు.. మీ చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి చెరువు నడుమ గెస్ట్‌హౌస్, బఫర్ జోన్‌లో కేవీపీలాంటి పెద్దలు గెస్ట్ హౌసులు కట్టుకుంటే కనబడటం లేదా? పెద్ద బిల్డర్లు మీకు లంచం ఇచ్చి మూసి నదిలోనే అపార్ట్‌మెంట్లు కట్టుకుంటే.. అవి మీకు కనబడవు.. తమ ఇళ్లు కూల్చొద్దని, హైకోర్టు స్టే ఆర్డర్ ఉందని నిరుపేదలు నెత్తినోరు మొత్తుకున్నా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కనికరం చూపకపోవడం దుర్మార్గం" అని కేటీఆర్ మండిపడ్డారు. రాజ్యాంగం చేతిలో పట్టుకొని ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే రాహుల్‌గాంధీకి తెలంగాణలో అమలవుతున్న అప్రకటిత ఎమర్జెన్సీ కనబడటం లేదా? అని ప్రశ్నించారు. ప్రజల తరఫున ప్రశ్నిస్తామని, కాంగ్రెస్ హామీల అమలుకు నిలదీస్తూనే ఉంటామని కేటీఆర్ హెచ్చరించారు. ప్రజలను అయోమయంలో పడేసేందుకు కేసీఆర్‌ను తిట్టాలి.. చంద్రబాబును కాపాడాలి.. ఇదే సీఎం రేవంత్‌రెడ్డి వ్యూహమని మాజీ మంత్రులు గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్ అన్నారు. కేసీఆర్ సీఎంగా ఉన్నపుడు బనకచర్ల ప్రతిపాదనే లేదని, కేంద్రం బనకచర్లకు పర్యావరణ అనుమతులు నిరాకరించడం బీఆర్ఎస్ సాధించిన విజయమని పేర్కొన్నారు.

# సిపిఐ జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయండి

**సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్**



**తొవ్వ,గార్ల జూలై 01**

భారత కమ్యూనిస్టు పార్టీ మండల సమితి సమావేశం గార్ల మండల కేంద్రంలో సిపిఐ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు . ఈ సమావేశానికి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ హాజరై అనంతరం సిపిఐ జిల్లా మూడవ మహాసభలన కరత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటీవల ఆర్ఎస్ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ కొంతమంది వ్యక్తులు సెక్యులర్ సోషలిజం పదాలను తొలగించాలని కోర్టులో కేసు వేయడం ఏంటని ఆ పదాలంటే బిజెపి ఆర్ఎస్ఎస్ నాయకులకు భయమెందుకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా గత పదకండేయులుగా అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం సెక్యులర్ దేశమైన మన దేశంలో కులాల మతాలు రెచ్చగొడుతూ తన పబ్బం గడుపుకుంటుందన్నారని, దేశంలో ప్రజలను విభజించి పరిపాలన బిజెపి సాగిస్తుందన్నారు. బిజెపి అధికారంలో ఉన్న ఆర్ఎస్ఎస్ నేతలే తమ యొక్క ఎజెండాను కొనసాగిస్తున్నారన్నారు దేశంలో బిజెపి గ్రాఫ్ పడిపోతుందని, పూర్తిగా సీట్లు రాకపోయినా కొన్ని పార్టీల మద్దతుతో మనుగడ సాగిస్తుందన్నారని బిజెపి ఎంతోకాలం అధికారంలో ఉండదన్నారు. రానున్న కాలంలో ప్రజలందరూ తిరగబడి బిజెపి ప్రభుత్వాన్ని కూలదోస్తారని దేశంలో బిజెపి ఆగడాలు పెట్రేగిపోతున్న అన్నారు. ఆపరేషన్ సింధూరం పేరుతో యుద్ధమని చెప్పి అమెరికా మాయలో పడి యుద్ధాన్ని చేయకుండా వెనక్కి తిరిగి వచ్చిన బిజెపి నేతల ఈ దేశం గురించి మాట్లాడేది అని, ఆపరేషన్ కగారు పేరుతో ఛత్తీస్గడ్ నల్లగుట్టలో మారణ హోమం చేస్తున్న బిజెపి మారణ హోమాన్ని ఆపాలని, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలన్నారు. సెక్యులర్ పార్టీగా ఉన్న భారత కమ్యూనిస్టు పార్టీ ఈ దేశంలో బిజెపిని ఎదురించి పోరాడుతుందన్నారు. రానున్న కాలంలో బిజెపికి బంగపాటు తప్పదని, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా మహాసభలు 5, 6 కొరివిలో జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, సహాయ కార్యదర్శి రాగం రమేష్, ధూపాటి జనార్ధన్, దారావత్ వీరన్న, ఇలుటూరి వెంకన్న, కట్టెబోయిన పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను సాగు చేసుకోవాలి

**- బిబిఆయిల్ ఫామ సాగులో పెట్టుబడి తక్కువ, - బిబి. రైతులకు ఆయిల్ ఫామ్ తో నిరంతరం ఆదాయం,**

**- బిబిబిందు సేద్యం తో రైతులకు పని తక్కువ ఆదాయం ఎక్కువ,**

**- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,**



**తొవ్వ న్యూస్ ప్రతినిధి, జూలై 1,**

ప్రస్తుతం వ్యవసాయ విధివిధానాలలో మార్కెట్లో ఉన్న పంటలకు డిమాండ్ ను బట్టి రైతులు సాగు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. మంగళవారం మండలంలోని బలపాల జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ మెగా మేళ లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయిల్ ఫామ్ మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బోర్లు బావులు కింద ఆయిల్ ఫామ్ తోటలు పండ్లతోటలు కూరగాయలు పూలు మల్బరీ, ల తోపాటు పలు రకాల ఉద్యాన పంటలు సాగుచేసుకొని అధిక లాభాలు పొందాలని పట్టు పరిశ్రమల శాఖ అధికారి జినుగు మరియన్న సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగుతో నిరంతరం ఆదాయం పొందొచ్చని రైతులకు సూచించారు. ఆయిల్ ఫామ్ సాగు వేసుకుంటే సబ్సిడీలో మొక్కలు డ్రిప్పు ఇస్తారని తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలో 8 ఎకరాలపైగా ఆయిల్ ఫామ్ సాగు అవుతుందని అన్నారు. సుమారు 14000 ఎకరాల్లో దిగుబడి అవుతుందని తెలిపారు. ప్రతి రైతు పెద్ద పెద్ద పొలం గట్ల మీద, పెరట్లో, పండ్ల మొక్కలు అంతర్ పంటల మొక్కలు వేసుకోవాలని సూచించారు. డాబాల మీద కుండీలలో కూరగాయ విత్తనాలు నాటుకోవచ్చని సూచించారు. కూరగాయలు సాగు చేసే రైతులు మెలకువలు తెలుసుకోవడానికి వ్యవసాయ అధికారులను సంప్రదించాలని అన్నారు. హార్టికల్చర అధికారులు వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలని రైతులకు పంటలపై అవగాహన కల్పించాలని ఆయన అధికారులకు సూచించారు. మేలైన యజమాన్య పద్ధతులతో నూతన రకాల నారు పెంపకం ఎత్తు మడులు, బిందు సేద్యం, మల్చింగ్ విధానం, కాంప్లెక్స్ ఎరువులు కాకుండా వేప పిండి ఆముదం పిండి వాడకం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు బజ్జూరి పిచ్చి రెడ్డి, ముల్లా రమేష్, హనుమంత రావు, చంద్రారెడ్డి, సహాయ వ్యవసాయ సంచాలకులు ఎ. శ్రీనివాస్, వ్యవసాయ అధికారి జి. నరసింహ రావు, ఉద్యాన అధికారి ఆర్. శాంతి ప్రియ, వ్యవసాయ విస్తరణ అధికారి లయ, టి. జి. ఆయిల్ ఫెడ్ క్షేత్ర సిబ్బంది నాగరాజు, జి. చంద్ర ప్రకాష్, కార్యాలయ సూపరింటెండెంట్ ఆర్. శ్రీనివాస రావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి హరి మరియు బిందు సేద్య ప్రతినిది ఆగస్టిన్, కె. శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంజాయ్ మెంట్ సర్వే ప్రకారం పాస్ పుస్తకాలు ఇవ్వాలి

**తరతరాలుగా హక్కులు మావే- భూమి మాదే పట్టాలి ఇవ్వండి**

**ఏడేండ్లుగా అధికారులకు మొరపెట్టుకుంటున్నాం - అధికారుల నిర్లక్ష్యం- రైతన్నలకు తిప్పలు**

**రైతుల రిలే నిరాహార దీక్ష**




**తొవ్వ, కేసముద్రం, జూలై 01:**

ఎంజాయ్ మెంట్ సర్వే ప్రకారం పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇవ్వాలంటూ మండలంలోని నారాయణపురం గ్రామంలోని రైతులు బొడ్రాయి వద్ద మంగళవారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ ధరావత్ రవి నాయక్ మాట్లాడుతూ తరతరాలుగా హక్కులు మావే.. భూమి మాదే పట్టాలిఇవ్వండి.ఏడేండ్లుగా రెవిన్యూ అధికారుల చుట్టూ తిరిగి తిరిగి చచ్చిపోతున్నాం. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్య వైఖరి వలన రైతులకు తిప్పలుగా మారింది. మా గ్రామంలోని 1827 ఎకరాల భూములను 2017లో గత ప్రభుత్వం భూ రికార్డుల ప్రక్షాళనలో భాగంగా అటవీ భూములుగా పేర్కొంటూ పట్టాలు రద్దు చేసింది 1959 సంవత్సరంలోని 2384 జీవో నెంబర్ ప్రకారం నారాయణపురం గ్రామాల్లోని భూములకు 2021, ఫిబ్రవరిలో రెవెన్యూ పట్టా భూములుగా తేల్చింది .గత ప్రభుత్వం జూన్ 2021 లో ఎంజాయ్మెంట్ సర్వే చేసి 1827 ఎకరాల్లో 1633 ఎకరాలను సాగుభూమిగా తేల్చి 633 ఎకరాలకు పట్టాలు ఇచ్చిందని, మిగతా భూమికి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక జీవో 94 జారీచేసి రైతు పేరు తండ్రి పేరు అనే చోట వస్తున్న అడవి అనే పదం తొలగించాలని కానీ గ్రామంలో ఎంజాయ్మెంట్ సర్వే నిర్వహించి సుమారు ఏడునెలలు గడుస్తున్నా అధికారులు కాలయాపన చేస్తూ పబ్బం గడుపుతున్నారని, రెవిన్యూ అధికారుల మొండివైఖరి జిల్లా కలెక్టర్ నిర్లక్ష్యంతోనే మా గ్రామానికి పాస్ పుస్తకాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని హెచ్చరించారు.తాసిల్దార్ కార్యాలయం నుండి మొదలుకుంటే సచివాలయం వరకు నిరసనలు చేపట్టాలని అధికారుల చుట్టూ తిరిగిన ఫలితం లేదని మండిపడ్డారు. దేవుడు కరుణించినా.. పూజారి కరుణించడు అనే విధంగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తక్షణమే సమస్యను పరిష్కరించాలని చెప్పినా కూడా జిల్లా కలెక్టర్ మాత్రం తనదైన వ్యవహార శైలిలో వ్యవహరిస్తూ మా గ్రామ సమస్యను మాత్రం పరిష్కరించడం లేదని, దేశానికి అన్నం పెట్టే రైతన్న అనాధగా మారే పరిస్థితి ఎదుర్కొంటుందని ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం విడి మా గ్రామ రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు . రైతన్నలకు పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇచ్చేంతవరకు రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ లక్ష్మి పతి,నర్సింహ రెడ్డి,అమరేందర్ రెడ్డి, చుక్కారెడ్డి, వెంకట్ రెడ్డి, భీమా,సురేందర్, దేవా, వీరన్న, శంకర్, హేమ్లా, రమేష్, సంపత్ రెడ్డి, రవీందర్ రెడ్డి, కేశవ రెడ్డి, రత్నమా చారి,శ్రీను, లాలు,వెంకన్న, దిలీప్ రెడ్డి, పద్మ, అనిత, రాధ,రఘునమ్మ, సరోజన, వసంత, రజిత, సుజాత, స్వప్న, సులోచన, సోమనర్సమ్మ,సాలమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ నుండి ఇద్దరు విద్యార్థులు పరార్

**బిబిప్రిన్సిపాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు,**

**సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గండ్రాతి సతీష్,**





**తొవ్వ న్యూస్ ప్రతినిధి, జూలై 1,**

మహబూబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ స్కూల్ నుంచి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు గోడ దూకి పరారైనట్లు ప్రిన్సిపాల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై గండ్రాతి సతీష్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ఏకలవ్య పాఠశాల నుంచి పదవ తరగతి చదివే విద్యార్థి గూగులోతు రామ్, (15) 2) పదవ తరగతి చదువుతున్న విద్యార్థి బానోత్ తానిష్, (15) ఇద్దరు విద్యార్థులు స్కూల్ కూడా దూకి పరారైనట్లు ఎస్సై తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఎవరికైనా విద్యార్థులు కనిపిస్తే పోలీస్ స్టేషన్కు ఈ దిగువన ఉన్న నెంబర్లకు ఎస్సై కురవి 8712656956, పోలీస్ స్టేషన్ నెంబర్ 8712656957 లకు సమాచారం ఇవ్వాలని కోరారు.( ఇద్దరు విద్యార్థులు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లో దొరికి నట్లు రైల్వే పోలీసులు తెలిపినారని ఎస్ ఐ తెలిపారు. )

# హైదరాబాద్ బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం

**తొవ్వ : 1జులై,ఎల్బీనగర్ ప్రతినిధి**




ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది,అతివేగంతో స్తంభాన్ని ఢీకొట్టిన కారు.ఒకరు మృతి చెందగా ఇద్దరికి తీవ్ర గాయాలు జరిగాయి .హైదరాబాద్ - బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.వేకువజామున 3 గంటల సమయంలో అతివేగంతో ఉషా ఫ్యాన్ కంపెనీ ముందు ఉన్న స్తంభాన్ని ఢీకొట్టిన కారు.ఈ ప్రమాదంలో.. కారులో ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తుల్లో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, ఇద్దరికి తీవ్ర గాయాలు.మృతి చెందిన వ్యక్తిని ముస్తాక్ (19) అనే యువకుడిగా గుర్తుంచిన పోలీసులు.

# ఇంటింటికి కరపత్రాలతో ప్రచారం,

**బిబిబిజెపి పాలనలో అన్ని వర్గాల వారు మరుగున పడ్డారు,**

**బిబిఘన చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీకి వందేళ్లు,**

**ఆత్మ కమిటీ చైర్మన్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి,**



**తొవ్వ న్యూస్ ప్రతినిధి, జూలై 1,**

భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా మూడవ మహాసభల సందర్భంగా మండల కేంద్రంలో ఇంటింటికి కరపత్రాలతో ప్రచారం నిర్వహించామని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ముఖ్య నాయకులతో కలిసి ఇంటింటికి ప్రచారం నిర్వహించి ఈనెల 5 బి6 తారీకుల్లో మండల కేంద్రంలో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ మహబూబాద్ జిల్లా మూడవ మహాసభలను విజయవంతం చేయాలని ఆయన ప్రజలను కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత 11 సంవత్సరాల నుంచి అవలంబిస్తున్న విధి విధానాలతో అన్ని వర్గాల వారు నిరాశ నిస్పృహాలకు లోనై కేంద్ర ప్రభుత్వంపై అవిశ్వాసంగా ఉన్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వంపై ప్రజల్లో విస్తృత ప్రచారం నిర్వహించి పోరాటాలు చేసి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని అన్నారు. దేశ చరిత్రలో వదేళ్లు పూర్తి చేసుకున్న భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ పేద బడుగు బలహీన వర్గాల వారికి గూడు, నీడ కల్పిస్తూ వారి వెంటే ఉండి ప్రభుత్వాలపై పోరాటాలు చేస్తూ ఉన్న పార్టీ సిపిఐ అని ఆయన అన్నారు. ఏ ప్రభుత్వాలైన ఎర్రజెండా నీడన మసులుకోవాల్సిందేనని తెలిపారు. పేద ప్రజల గుండె చప్పుడు ఎర్రజెండా అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, కురవి టౌన్ కార్యదర్శి తురక రమేష్. బుర్ర సమ్మయ్య, సీనియర్ నాయకులు కన్నె వెంకన్న. బుడమ వెంకన్న, దూది కట్ల సారయ్య, బస్స కొమురయ్య. తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రం మండలంలో అనుమతి పొందిన ప్రైవేటు పాఠశాలలు

## అనుమతి లేని పాఠశాల పై తగు చర్యలు తీసుకుంటాము మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరు



**తొవ్వ,కేసముద్రం, జూలై 01:** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో గల అనుమతి పొందిన పాఠశాల వివరాల పేర్లు ఉప్పరపల్లి గ్రామంలో లాల్ బహదూర్ విద్యాలయం ఒకటి నుంచి ఏడవ తరగతి వరకు, కేసముద్రం స్టేషన్ లో సమత మోడ్రన్ హైస్కూల్ ఒకటి నుంచి పదవ తరగతి వరకు, శ్రీ వివేకానంద విద్యాలయం ఒకటి నుండి పదవ తరగతి వరకు, లేపాక్షి విద్యాలయం ఒకటి నుండి పదవ తరగతి వరకు, అమీనాపురంలో కృషి విద్యానికేతన్ ఒకటి నుండి పదవ తరగతి వరకు, లిటిల్ సిటిజెన్ పాఠశాల నర్సరీ నుండి ఏడవ తరగతి వరకు, కేసముద్రం విలేజ్ లో శ్రీ వివేకవర్ధిని విద్యాలయము నర్సరీ నుండి పదవ తరగతి వరకు, ధన్నసరిలో సెయింట్ జాన్స్ హై స్కూల్ నర్సరీ నుండి పదవ తరగతి వరకు, చెరువు ముందు తండాలో సాక్రెడ్ హార్ట్ స్కూల్ నర్సరీ నుండి పది వరకు, పెనుగొండ రామకృష్ణ విద్యాలయం నర్సరీ నుండి ఏడవ తరగతి వరకు అనుమతులు కలవు. పైన తెలిపిన పది పాఠశాలలు ప్రభుత్వం ద్వారా అనుమతి కలిగి నడుస్తున్నవి.

**ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాలకు సూచనలు.**

ప్రయివేట్ పాఠశాలల్లో అనుమతి లేని తరగతులను నిర్వహించకూడదు. ఒక సెక్షన్ కు 40 మంది కంటే ఎక్కువ విద్యార్థులు ఉండకూడదు.అనుమతి లేని పాఠశాల పేరు పెట్టుకొని నడిపించకూడదు. పాఠశాల ఆవరణలో పాఠ్యపుస్తకాలుగాని నోటు పుస్తకాలు గానీ అమ్మకూడదు. పాఠశాల యొక్క పేరుతో వేరే ప్రాంతంలో పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు అమ్మడం చేయకూడదు. తరగతి వారీగా ఫీజుల వివరాలను నోటీస్ బోర్డ్ పై అంటించవలెను. తరగతి వారీగా విద్యార్థుల సంఖ్యను నోటీస్ బోర్డ్ పై అంటించవలెను. ఏదైనా పాఠశాలలో విద్యార్థులను తరలించడానికి వాహనాన్ని ఉపయోగిం చినట్లయితే, ఫిట్ నెస్ కలిగిన వాహనాన్ని, అర్హత కలిగిన, సుశిక్షితులైన డ్రైవర్ చేత మాత్రమే వాహనాన్ని నడిపించాలి. పైన తెలిపిన సూచనలను అన్ని ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యం తప్పనిసరిగా పాటించవలెను.లేనిచో తగు చర్యలు తీసుకోబడును. అని కాలేరు కేసముద్రం మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి ఈ సందర్భంగా మంగళవారం పత్రిక ప్రకటనలో తెలిపారు.

# 6న కేసముద్రంకు ఉప ముఖ్యమంత్రి, మంత్రుల రాక

## సభ స్థలాన్ని పరిశీలించిన చైర్మన్, అధికారులు

**తొవ్వ,కేసముద్రం, జులై 01:జులై**

6న కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, బట్టి విక్రమార్క ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి సీతక్కతో పాటుగా మరో మంత్రి మిగతా ప్రజాప్రతినిధులు రానున్న నేపథ్యంలో మంగళవారం మున్సిపాలిటీ కేంద్రంలోని పూలే సెంటర్ లోని సభ స్థలాన్ని కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవ రెడ్డితో పాటుగా ఆర్డీవో అలువేలు, డీఎస్పీ తిరుపతిరావు, మున్సిపల్ ఎస్ఈ, ఆర్ అండ్ బి ఈఈలు పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ సంజీవ రెడ్డి మాట్లాడుతూ కేసముద్రం నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తారని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణ వేణి, డీజిపి తిరుపతి రావు, మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, అధ్యక్షులు కూరెల్లి సతీష్, పీసీసీ సభ్యులు గుగులోత్ దశ్రు నాయక్, డైరెక్టర్ రావుల మురళీ, నాయకులు బండారు వెంకన్న, కదిరే



సురేందర్, చిలువేరు సమ్మయ్య గౌడ్, డైరెక్టర్ లు చిదురాల వసంత రావు, అయూబ్ ఖాన్, యాదగిరి, వేముల శ్రీనివాస్ రెడ్డి, ముదిగిరి సాంబయ్య, బీరం గోపాల రెడ్డి, మిట్టగడుపుల యాకుబ్, కుమారస్వామి, బానోత్ చిన్న వెంకన్న, కనుకుల రాంబాబు, రాంచంద్రు నాయక్, సీఐ సర్వయ్య, తహసీల్దార్ జి .వివేక్, ఎస్సై మురళీధర్ రాజ్,నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో ఆశా వర్కర్లు అందుబాటులో ఉండాలి

## -జిల్లా వైద్యాధికారి రవి రాథోడ్



**బయ్యారం,తోవ్వ,జులై 1.**

ఆశా డేని పురస్కరించుకొని బయ్యారం ఆరోగ్య కేంద్రం లో గంధంపల్లి, వైద్య సిబ్బందితో ఆరోగ్య కార్యక్రమాలపై అధికారులతో జిల్లా మెడికల్ ఆఫీసర్ రవి రాథోడ్ సమీక్షించారు.బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ ప్రజలకు సమయానికి మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు ప్రతి ఆరోగ్య కేంద్రం బాధ్యతగా పనిచేయాలని రోగ నిర్ధారణ వైద్యం,మాత శిశు సంరక్షణ సేవలు, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని పేర్కొంటూ, వర్షాకాలంలో వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించాలని,ఆశా కార్యకర్తలకు, ఆరోగ్య కార్యకర్తలు,ఆయా కేంద్రాల్లో శుభ్రత, ఔషధాలు సరైన రీతిలో ఉండాలన్న దానిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో,ప్రత్యేకమైన టెన్ బెడ్ ఫీవర్ వార్డును,ఆపరేషన్ థియేటర్ ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ విజయ్ కుమార్,డాక్టర్ శ్రవణ్ కుమార్,డాక్టర్ విజయకుమార్,డాక్టర్ హనుమంతరావు, డాక్టర్ శివ,డాక్టర్ ఉస్మాన్,బస్తీ దావఖాన వైద్యాధికారి డాక్టర్ సుదీర్,జిల్లా డిప్యూటీ మాస్ మీడియా మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ కె.వి.రాజు,సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, సీసీ అనిల్ కుమార్, ఫార్మసి ఆఫీసర్ రామారావు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

## ఎల్ హెచ్ పి ఎస్ వ్యవస్థాపక సభ్యులు భూక్యా నెహ్రూ నాయక్

## నెల్లికుదురు లో ఘనంగా ఎల్ హెచ్ పి ఎస్ 28వ ఆవిర్భావ దినోత్సవం

**తొవ్వ, నెల్లికుదురు, జూలై**

తెలంగాణలో అన్ని రంగాల్లో వెనుకబాటుకు గురైన గిరిజనులకు ప్రభుత్వం అన్ని రంగాల్లో 10 శాతం రిజర్వేషన్లు కల్పించాలని లంబాడా హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక సభ్యులు, మహబూబాబాద్ మాజీ సర్పంచ్ భూక్యా. నెహ్రూ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఎల్ హెచ్ పి ఎస్ ఆవిర్భావ దినోత్సవం మండల అధ్యక్షులు జాటోత్ వీరన్న నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్ హెచ్ పి ఎస్ జెండాను మండల గౌరవ అధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి గూగులోత్ శంకర్ నాయక్ లతోపాటు కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయని సత్యపాల్ రెడ్డిలతో కలిసి జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారితో కలిసి మాట్లాడుతూ మా తండాలో మా రాజ్యం నినాదంతో ఏర్పాటై 28 సంవత్సరాలుగా గిరిజన సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఏకైక సంఘం లంబాడాహక్కు ల పోరాట సమితి అని అన్నారు. తండాలను నూతన గ్రామపంచాయతీలు చేసిన తర్వాత గత ప్రభుత్వం అభివృద్ధిని మరిచిందన్నారు. ప్రస్తుత పాలకులు తండాల అభివృద్ధికి 1000 కోట్లు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా మండలంలో అత్యధికంగా గిరిజనులు ఉన్నందున ప్రాథమిక ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా మార్చాలని, ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని



కోరారు. గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందడం కోసం పది లక్షల రుణాన్ని ఎలాంటి షరతులు లేకుండా అందించే విధంగా కృషి చేయాలన్నారు. ఇందిరమ్మ గృహాల్లో అత్యధికంగా గిరిజనులకు మంజూరయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ఈ ప్రాంత ఎంపీ ఎమ్మెల్యేలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ నేతలతో పాటు , ఆయా పార్టీల నేతలు గుగులోతు నారాయణ నాయక్, కుమ్మరి కుంట్ల మౌనేందర్, ఆకుతోట సతీష్, జిలకర యాలాద్రి, వెన్నం క్రాంతి రెడ్డి, భూక్య బాలాజీ నాయక్, బానోతు భీముడు, రావుల సతీష్, ఇట్టే దేవేందర్ రెడ్డి, భాస్కర్ నాయక్, బోజ్యా నాయక్, లింగ్య నాయక్, మహిళలు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# గడపగడపకు కాంగ్రెస్ సంక్షేమ పథకాలు

## -జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటపతి.

**బయ్యారం,తోవ్వ,జులై 1.**



కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకువెళ్లి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా మండల యూత్ నాయకులు కృషి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటపతి అన్నారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేయడం జరుగుతుందన్నారు.ఇప్పటికే ఇచ్చిన హామీలలో భాగంగా ఇప్పటికే నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగుల కల్పన నిరుద్యోగులకు రాజీవ యువ కిరణాలు, సబ్సిడీపై గ్యాస్ 200 యూనిట్ల ఉచిత కరెంట్, రైతు భరోసా రైతులు పండించిన సన్న రకానికి బోనస్,అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఈ విధంగా ఇచ్చిన మాట ప్రకారం ఎన్నో హామీలు అమలు పరిచి ప్రజల మన్నన పొందడం జరిగిందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకువెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలకు గొప్ప వరం

## -కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పెద్దినేని వెంకటేశ్వరావు.

**బయ్యారం,తోవ్వ,జులై 1.**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఇండ్లు లేని నిరు పేదలకు ఒక గొప్ప వరం అని బయ్యారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పెద్దినేని వెంకటేశ్వరావు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ చెయ్యడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రత్యేక చొరవ తీసుకొని నిరుపేదల పట్ల నియోజకవర్గం నుండి మారుమూల గ్రామాల వరకు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎలాంటి సమస్యలు ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు తన దృష్టికి తీసుకువెళ్లిన మరుక్షణమే సమస్యలకు స్పందించి సమస్యలను తీరుస్తు ప్రజల మన్ననలు పొందుతున్నారని ఆయన అన్నారు.మండలంపై ప్రత్యేక చొరవ చూపుతున్నా ఎమ్మెల్యే కోరం కనకయ్యకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ సత్తా చాటాలి

**బయ్యారం,తోవ్వ,జులై 1.**



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బయ్యారం మండలంలో జెడ్పిటిసి,ఎంపీటీసీ సర్పంచ్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలని బిజెపి పార్టీ సీనియర్ నాయకులు వన్నం రామారావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకువెళ్లి రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో మండలంలోని అన్ని స్థానాల్లో బిజెపి పార్టీ జెండా రెపరెపలాడాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన

## -వ్యవసాయ అధికారి రాంజీ




**బయ్యారం,తోవ్వ,జులై 1.**

నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించేందుకు బయ్యారం మండల వ్యవసాయ అధికారి రాంజీ మండలంలోనీ గంధంపల్లి-కొత్తపేట పంచాయతీలో సాయిబాబా ట్రేడర్స్ వద్ద అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.నానో యూరియా అనేది నానో టెక్నాలజీ ఉపయోగించి తయారు చేసిన ద్రవరూప ఎరువు.ఇది సంప్రదాయ యూరియాకు ప్రత్యామ్నాయంగా ఉపయోగపడుతుందనీ నానో యూరియాలో నత్రజని కణాలు చాలా చిన్న పరిమాణంలో ఉంటాయి.దీనివల్ల మొక్కల పెరుగుదల మెరుగ్గా ఉంటుంది.నానో యూరియా వాడకం వల్ల భూమికి హాని తక్కువ,నీటి వినియోగం తగ్గుతుందనీ పంట దిగుబడి కూడా పెరుగుతుందని వారు అన్నారు.నానో యూరియా వినియోగంపై మండలంలో రైతులకు అవగాహన కల్పించేందుకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.నానో యూరియా వాడే ముందు,దాని వినియోగంపై పూర్తి అవగాహన పొందడం చాలా ముఖ్యం.అవసరమైతే వ్యవసాయ అధికారులను సంప్రదించాలని ఏఓ రాంజీ రైతులను కోరారు.

# రామన్నపేట నియోజకవర్గ తప్పకుండా ఏర్పాటు చేయాలి

## రామన్నపేట అఖిలపక్ష నాయకులు



**యాదాద్రి జిల్లా :రామన్నపేట: తోవ్వ ప్రతినిధి: జూలై 01**
రామన్నపేట నియోజకవర్గం ఏర్పడాలని మండల కేంద్రంలో మంగళవారం మల్లికార్జున ఫంక్షన్ హాల్ నియోజకవర్గ సాధన సమితి రెండవ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రెబ్బసు రాములు అధ్యక్షతన వహించగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూరామన్నపేట నియోజకవర్గం 1952లో ఏర్పడినది నాటి నుంచి రామన్నపేట నియోజకవర్గంలో వలిగొండమోత్కూరు ఆత్మకూరు గుండాల మండలాలు ఉండేవి.ఈ ప్రాంతాన్ని పరిపాలించిన నాయకుల్లో ఈ ప్రాంతం నుంచి ఎమ్మెల్యేలుగా మంత్రులుగా అయినారు. ఈ ప్రాంతానికి అభివృద్ధి కార్యక్రమాలు చేసినారు .రామన్నపేట మండల కేంద్రంలో నాడు అన్ని రకాల సౌకర్యాలు ఉండేవి రామన్నపేట నియోజకవర్గం గొప్ప నాయకులు అభివృద్ధి పథంలో నడిపినారు రామన్నపేట నియోజకవర్గం 2009లో మన ప్రాంత నాయకులు ఢిల్లీ వరకు పోరాటం చేసిన మన పోరాటం ఒక పీడకల లాగా మనకు మెలిగింది .మన మండలంలో వివిధ పార్టీలకు సంబంధించిన గొప్ప పోరాట యోధులు గొప్ప లీడర్లు ఉన్నారు ఢిల్లీ వరకు వెళ్లి పోరాటం చేసిన దురదృష్టం మనల్ని వెంటాడుతూ నియోజకవర్గం మన నుండి విడిపోయి నకిరేకల్ లో కలిసినది నాటి నుంచి రామన్నపేట నియోజకవర్గం కాస్త మండలం గా మారినది ఆ తర్వాత 100 పడకలు కావలసిన హాస్పిటల్ రికార్డుల్లో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా బోర్డులో మాత్రం ఏరియా హాస్పిటల్ గా కొనసాగుతున్నది రామన్నపేట మండలానికి రావలసిన రెవిన్యూ డివిజన్ డీఎస్పీ ఆఫీసు వివిధ రకాల ఆఫీసులు ఇతర ప్రాంతాలకు తరలిపోయినవి మన నాయకులు పోరాటం చేసిన అదృష్టం మనకు కలిసి రాలేదుకానీ నేడు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాలు నియోజకవర్గ పునర్విభజన కార్యక్రమం దేశవ్యాప్తంగా కులకన సర్వే జరుగుతున్నది దీనికి అవకాశం 2026 డిసెంబర్ వరకు ఒక నివేదిక పంపాలని చిన్న అవకాశం ఉన్నది యాదాద్రి జిల్లాలో రామన్నపేట నియోజకవర్గం చేసే అవకాశం ఉన్నది కావున ఈ ప్రాంత బిడ్డలుగా ఈ ప్రాంత వాసులుగా నియోజకవర్గానికి కావలసిన అన్ని రకాల ఆఫీసులు కావాల్సినన్ని సౌకర్యాలు ఉన్నవి మన ప్రాంతవాసుల మందరం కలిసికట్టుగా పోరాటం చేసి రామన్నపేట నియోజకవర్గాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న పెద్దలను కేంద్ర ప్రభుత్వంలో ఉన్న పెద్దలను కలిసి రామన్నపేట నియోజకవర్గాన్ని ఏర్పాటు చేయాలని ముందుకు సాగుదాం అని తెలిపినారుఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే చాంద్, బిజెపి రాష్ట్ర నాయకులు కన్నెకంటి వెంకటాచారి,బీజేవైఎం నాయకులు లక్ష్మణ్ , టిపిసిసి రాష్ట్ర నాయకులు వనం చంద్రశేఖర్,రామన్నపేట పట్టణ అధ్యక్షులు జమీరుద్దీన్ ,కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డు మెంబర్ గొలుసుల ప్రసాద్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ ఉద్యమ నాయకులు బొడ్డుపల్లి లింగయ్య,టిడిపి మండల అధ్యక్షులుఎండి ఫజల్, టిడిపి నాయకులు పోష బోయిన. మల్లేశం ,రామన్నపేట పట్టణ టిడిపి అధ్యక్షులు రాములు ,డీఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల. నరేందర్, మండల అధ్యక్షులు బందేల .అశోక్, డి.ఎస్.పి నాయకులు మల్లేశం, శేఖర్,కిరణ్ కుమార్ సిపిఐ జిల్లా కౌన్సిల్ ఎర్ర రమేష్ గౌడ్,సిపిఐ నాయకులు శ్రీరామోజు నరసింహాచారి, సిపిఎం నాయకులు ఎస్.కె మన్సూర్,రామన్నపేట మాజీ ఉపసర్పంచ్ తెలంగాణ ఉద్యమ నాయకులు గంగాపురం యాదయ్య,ప్రజా పోరాటాల సమితి మండల అధ్యక్షుడు వరి కప్పల గోపాల్ ,ఉద్యమకారుల ఫోరం మండలాధ్యక్షులునోముల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడమే ఈ ప్రభుత్వ లక్ష్యం

## మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి



**తొవ్వ ,ప్రతిని ధి, నర్సంపేట, జూలై, 01:**
నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు చెన్నారావుపేట మండలం జల్లి గ్రామం లో ఇందిరమ్మ ఇల్లు ప్రొసీడింగ్ కాపీని లబ్ధిదారుడు మేర్గు విజేందర్ కుటుంబానికి నియోజకవర్గ నాయకులు మాజీ ఎంపీపీ వీరారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ఈ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, గ్రామంలోని ప్రతి కుటుంబానికి ఏదో ఒక సంక్షేమ పథకం కచ్చితంగా అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బాధావత్ బాలు నాయక్, మాజీ సర్పంచ్ జరుపుల మరి బిక్షం,కాటా శ్రీనివాస్, ఇరుకుల శ్రీనివాస్, మెండె భద్రయ్య, రజనీకర్ రెడ్డి,జక్క రవి, మెండె విజేందర్, కస్తూరి వెంకటేశ్వర్లు, యాకంభ్రం, వీరన్న, కొర్ర మోతు, యాకుబ్ పాషా, గంగిడి భాస్కర్ రెడ్డి, రాదారపు కృష్ణ, జరుపుల స్వామి, దొడ్డ కూమారస్వామి మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతియ వైద్యుల దినోత్సవం



**తొవ్వ,నెల్లికుదురు, జులై 01,**
జాతియ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం నెల్లికుదురు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది కలిసి కేక్ కట్ చేసి, పరస్పరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం పి హెచ్ సి వైద్యులు డాక్టర్ శారద, డాక్టర్ రమ్య, చైతన్య ల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఆశా డే సమావేశాన్ని ఏర్పాటు చేసి సిబ్బంది, ఆశా లకు వివిధ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. వైద్య సిబ్బంది ప్రతి ఒక్కరు సమయపాలన పాటిస్తూ అంకిత బావంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. సమాజంలో అత్యంత పవిత్రమైన, కీలకమైన వృత్తి వైద్య వృత్తి అన్నారు. అందుకే ఈ వృత్తిలో వివిధ స్థాయిల్లో వున్న ప్రతి ఒక్కరం ప్రజలకు సేవ చేయాలన్నారు. కార్యక్రమంలో , ఏఎన్ఎం లు పి హెచ్ సి ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాల వసతి గృహంలో మౌలిక సౌకర్యాలు కల్పించాలి

## వేముల నాగరాజు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు

**యాదాద్రి జిల్లా :వలిగొండ: తోవ్వ ప్రతినిధి :జులై 01**
భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మండల తహసిల్దార్ కి వినతిపత్రం అందజేశారు .ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ వలిగొండ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో బాలికల వసతి గృహంలో మౌలిక సౌకర్యాలు కల్పించాలన్నారు పాఠశాల ప్రారంభమై నెల రోజులు గడుస్తా ఉన్న ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా పాఠశాల హాస్టల్ ప్రారంభించారన్నారు. ప్రభుత్వం ఒకవైపు ఆర్భాటంగా ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేస్తామని చెప్పుతూ మరో ఒకవైపు హాస్టల్ కు రావాలంటే భయపడే విధంగా తయారు చేస్తున్నారన్నారు .వెంటనే జిల్లా కలెక్టర్ వలిగొండ మోడల్ స్కూల్ బాలికల వసతి గృహాన్ని సందర్శించి ఇక్కడ ఉన్న సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలన్నారు .హాస్టల్లో గ్లిజరిన్ పనిచేయక చలి వాటర్ లో స్నానాలు చేయాల్సిన పరిస్థితి ఉన్నది మరియు మిక్సీ గ్రైండర్ పనిచేయక టిఫిన్లు చేయడం లేదన్నారు చేయడం మరియు డంపింగ్ యార్డ్ ద్వారా దోమలు వస్తున్న పరిస్థితి ఉన్నది హాస్టల్ వీధిలైట్లు పనిచేయడం లేవు హాస్టల్లో రూమ్లకు డోర్లు విరిగిపోవడం జరిగినది .ఇవన్నీ సమస్యలు కండ్లకు కనిపిస్తా ఉన్న ప్రభుత్వం ఎలాంటి పర్యవేక్షణ చేయకుండా కాలం ఎలా



చేస్తున్న పరిస్థితి ఉంది వెంటనే అధికారులు ఈ హాస్టల్లో ఉన్న సమస్యలు పరిష్కారం చేయకపోతే హాస్టల్లో ఉన్న విద్యార్థులు అందరిని కలుపుకొని పెద్ద ఎత్తున ఎస్ఎఫ్ఐ గా ఉద్యమించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు బుగ్గ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశానికి అన్ని ఏర్పాట్లు పూర్తి- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.



**తొవ్వ,జులై 1, నల్గొండ:**
జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్ సి, ఎస్ టి,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి ,రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎంపీలు,ఎం ఎల్ సి లు, ఎమ్మెల్యేలు, ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు, అధికారులు హాజరుకానున్న ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. మంగళవారం ఆమె సమీక్ష సమావేశం నిర్వహించనున్న ఉదయాదిత్య భవన్ ను సందర్శించి డయాస్, తదితర ఏర్పాట్లను పరిశీలించారు. ముఖ్యంగా సమీక్ష సమావేశానికి ఆయా జిల్లాల వారీగా సమీక్షించే అంశాలపై నోట్స్ తయారీ, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ , తదితర ఏర్పాట్లలో ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీక్ష సమావేశం అనంతరం మంత్రులు, ఇతర ప్రజా ప్రతినిధులు 6 కోట్ల రూపాయల వ్యయంతో టిటిడిసి వద్ద నిర్మించిన నూతన ఆర్ అండ్ బి ఎస్ ఈ కార్యాలయాన్ని ప్రారంభించనున్న దృష్ట్యా అక్కడ అవసరమైన అన్ని ఏర్పాటు చేయాలని ఆమె ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ తో కలిసి నూతన ఎస్ ఈ కార్యాలయాన్ని సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు బుధవారం (2.7.2025) నాటి మంత్రుల కార్యక్రమంలో భాగంగా మంత్రులు ఉదయం 8 గంటలకు నల్గొండ చేరుకుంటారని, ఉదయం 10:45 నిమిషాలకు జిల్లా కలెక్టర్ కార్యాలయఆవరణంలో ఉన్న ఉదయాదిత్య భవన్ చేరుకొని అక్కడ నల్గొండ, సూర్యాపేట ,యాదాద్రి భువనగిరి జిల్లాలకు సంబంధించి అధికారులతో సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు. సమీక్ష అనంతరం మధ్యాహ్నం 3.30 గంటలకు టీటీడీసీ వద్ద నూతనంగా నిర్మించిన ఆర్ అండ్ బి ఎస్ ఈ కార్యాలయాన్ని ప్రారంభిస్తారని, అనంతరం సాయంత్రం 4 గంటలకు తిరిగి హైదరాబాద్ బయలుదేరి వెళ్తారని ఆమె తెలిపారు . నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ ఈ బి.వెంకటేశ్వరరావు, ఈ ఈ శ్రీధర్ రెడ్డి, డి ఈ ఫణిజా, గణేష్ కుమార్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పుణ్య,కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతిలాల్, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు

# వృత్తి పట్ల నిబద్ధత గల వ్యక్తి ఇస్మాయిల్

## మానవ హక్కుల కమిషన్ చైర్మన్ షమీమ్ అక్తార్



**తొవ్వా,జులై 1. నల్గొండ:**
నల్లగొండ పట్టణంలోవృత్తి పట్ల నిబద్ధత గల వ్యక్తి ఎండి ఇస్మాయిల్ అని మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తార్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రవేట్ హోటల్లో జరిగిన ఎండి ఇస్మాయిల్ పదవి విరమణ సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 42 సంవత్సరాలుగా ఉన్నతమైన అధ్యాపక వృత్తిలో ఉంటూ అంకితభావంతో పనిచేశారని కొనియాడారు. ఎంతోమంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దారని తెలిపారు. ఆయన విద్య వ్యవస్థకు అమూల్యమైన సేవలు అందించారని పేర్కొన్నారు. నార్కెట్పల్లి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా ఆయన పదవి విరమణ పొందడం హర్షనీయమని అన్నారు. పదవి విరమణ తర్వాత కూడా ఆయన విద్య వ్యవస్థ అభివృద్ధి కోసం సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. అనంతరం ఇస్మాయిల్ ను వారి సతీమణి లను గజమాలతో సాలవులతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి దస్రు నాయక్, టీజీవో జిల్లా గౌరవ అధ్యక్షులు ఎండి ముజుముద్దీన్,వివిధ కళాశాలల ప్రిన్సిపాల్ అధ్యాపకులు హాజరయ్యారు

# ఎంపి రామ సహాయం సింప్లిసిటీ

## రోడ్డు పక్కన క్యాన్వాయ్ ఆపి టిఫిన్ చేసిన ఎంపి

**కొత్తగూడెం, జూలై 01 :** ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకుల జీవితం ఎంత విలాసవంతంగా ఉంటుందో మనకు తెలియంది కాదు కూర్చున్న చోటే కోరుకున్నవన్నీ సమకూరతాయి. వారి పర్యటనల సమయంలో కూడ మాములు హడావుడి ఉండదు పోలీసులు, భద్రతా సిబ్బంది, చుట్టు ఉండే అభిమానులతో హడావిడి కనిపిస్తుంది. కానీ ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాంరెడ్డి చాలా సింపుల్గా కనిపించారు. జోరుగా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్క చేయకుండా భద్రాద్రి జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలంలో పర్యటించారు. ఇదే క్రమంలో గౌండ్ల రామవరం ప్రభుత్వ పాఠశాల ఎదురుగ ఓ పాకలో జయలక్ష్మి అనే మహిళా నిర్వహిస్తున్న టిఫిన్ సెంటర్ వద్ద తన కాన్వాయ్ ఆపి ఎలాంటి హడావుడి లేకుండా అక్కడ జయలక్ష్మి ఇచ్చిన గారెలు చెట్నీ వేసుకుని తిన్నారు. గారెలు చాలా బావున్నాయంటూ తన వెంట ఉన్నవారికి చెప్పారు. తన హోటల్కు వచ్చింది ఎంపి అని తెలుసుకున్న జయలక్ష్మి తాను మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ అభిమానినే అని తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలనీ కోరారు. అర్హులైన అందరికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేందుకు కృషి చేస్తున్నామని వచ్చే విడతలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేలా చూస్తామని ఎంపి హామీ ఇవ్వడంతో జయలక్ష్మి సంతోషం వ్యక్తం చేశారు.

# గడచిన రెండున్నర నెలల్లో రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ 1500 కేసులను పరిశీలించి ఉత్తర్వులు జారీ

**తొవ్వ,జూలై 1.నల్గొండ:**
నల్గొండ జిల్లా కేంద్రంలోని రోడ్లు, భవనాల అతిథి గృహంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మానవ హక్కులకు భంగం కలిగినప్పుడు వచ్చిన ఫిర్యాదులను మానవ హక్కుల కమిషన్ వాటిని పరిశీలించి చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ 2025 ఏప్రిల్ 17 న చార్జి తీసుకున్నదని, తనతో పాటు, మరో ఇద్దరు సభ్యులు కమిషన్లో ఉన్నారని, రాష్ట్రంలో ఎక్కడైనా మానవ హక్కులు ఉల్లంఘన జరిగినప్పుడు ఆన్లైన్ ద్వారా లేదా రాతపూర్వకంగా దరఖాస్తు ఇస్తే వాటిని పరిశీలించి వాటిపై పూర్తి విచారణ చేసిన తర్వాత చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విచారణ అనంతరం అవసరమైతే ప్రభుత్వానికి సిఫారసు చేయడం జరుగుతుందని తెలిపారు. వర్కర్స్ కు జీతాలు చెల్లించకపోవడం , వారి హక్కులకు, స్వేచ్ఛకు, సమానత్వానికి ఆటంకం కలిగడం, ఇలాంటివన్నీ మానవ హక్కుల ఉల్లంఘన కిందికి వస్తాయని ,వీటిపై ఫిర్యాదులు వచ్చినప్పుడు స్పందించడం జరుగుతుందన్నారు. కమిషన్ ఛార్జ్ తీసుకున్న సమయంలో 11,500 కేసులు పెండింగ్ లో ఉన్నాయని, గడచిన రెండున్నర నెలల కాలంలో 1500 కేసులను పరిశీలించి ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు. కొన్ని సుమోటో కేసులు సైతం తీసుకోవడం జరుగుతుందని ,అలాగే బాధితుల తరఫున ఇచ్చే దరఖాస్తులను సైతం కమీషన్ స్వీకరిస్తుందన్నారు. ముఖ్యంగా విద్య,వైద్య తదితర సంస్థలను సందర్శించి సరైన విధంగా అమలవుతున్నది ,లేనిది పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. మానవ హక్కుల పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మానవ హక్కుల కమిషన్ చర్యలు తీసుకుంటుందని, ప్రతి ఒక్కరికి మంచి విద్య, వైద్యం, సమానత్వం అందాల్సిన బాధ్యత రాజ్యాంగ ప్రకారం ఉందని ఆయన తెలిపారు.

# ప్రభుత్వ వైద్యం పట్ల ప్రజలలో నమ్మకం కల్గించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష - ప్రతి నెలా మంథని ఎం సి హెచ్ లో కనీసం 25 ప్రసవాలు జరగాలి**

**మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అమలు సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**జూలై - 01పెద్దపల్లి ప్రతినిధి :**
ప్రభుత్వ వైద్యం పట్ల ప్రజలలో నమ్మకం కల్గించాలని , మంథని ప్రాంతంలో ప్రజలకు అందించే వైద్య సేవలు మరింత ఇంప్రూవ్ కావాల్సి ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అమలు పై సంబంధిత వైద్య అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ మంథని కమ్యూనిటి హెల్త్ సెంటర్ పని తీరు చాలా ఇంప్రూవ్ చేసుకోవాలని అన్నారు. ఆసుపత్రిలో మొత్తం 14 మంది వైద్య సిబ్బంది ఉన్నప్పటికి ప్రజల నుంచి వైద్యులు అందుబాటులో ఉండటం లేదు అనే ఫిర్యాదులు వస్తున్నాయని, బయోమెట్రిక్ అటెండెన్స్ విధానం, సిసి కేమేరాల ఏర్పాటు చేయాలని అన్నారు. మంథని ఆసుపత్రి నుంచి అధికంగా రిఫరల్ కేసులు రాకుండా చూడాలని, అత్యవసర క్రిటికల్ కేసులను మాత్రమే పెద్దపల్లి, గోదావరిఖని లకు రిఫర్ చేయాలని అన్నారు. మంథని ఎం సి హెచ్ ఆసుపత్రిలో నెలకు 25 ప్రసవాలు జరిగేలా చూడాలని కలెక్టర్ అన్నారు. ప్రాథమిక ఆరోగ్య సబ్ సెంటర్ల వారిగా గర్భిణీ స్త్రీలను ట్రాక్ చేస్తూ ప్రసవం కోసం మంథని ఎం సి హెచ్ ఆసుపత్రికి వచ్చేలా చూడాలని అన్నారు. ప్రసవాల తర్వాత అవసరమైన పోస్ట్ ఆపరేటివ్ కేర్ సరిగ్గా ఉండేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. నవజాత శిశువుల సంరక్షణ కోసం అవసరమైన వార్మర్, ఇతర పరికరాల ఏర్పాటు చర్యలు తీసుకోవాలని అన్నారు. సి హెచ్ సి మంథని లో ఔట్ పేషెంట్ సేవలు పెరగాలని, వైద్యులు ఓపి సమయంలో పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలని అన్నారు. ఆసుపత్రిలో వైద్యులు, ఇతర సిబ్బంది పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంటు రోగులను సరిగ్గా రిసివ్ చేసుకుంటూ మెరుగైన వైద్యం అందిస్తే ప్రజల్లో ప్రభుత్వ వైద్యం పట్ల నమ్మకం పెరుగుతుందని అన్నారు. వైద్యులు సకాలంలో విధులకు హాజరు కావాలని అన్నారు. వైద్యులు, సిబ్బంది సెలవుల మంజూరు ప్రణాళిక ప్రకారం జారీ చేయాలని, జూలై నెలలో స్పష్టమైన మార్పు చూపించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, డి సి హెచ్ ఓ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం పై నిషేధాజ్ఞలు కోనసాగింపు

**అనుమతి లేని డ్రోన్ డిజె సౌండ్స్ పై చర్యలు**

**రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో సిటి పోలీస్ యాక్ట్ అమలు**

**పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**



**జూలై - 01పెద్దపల్లి ప్రతినిధి :**
సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమీషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగినది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమించిందని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు జులై 01 నుండి ఆగస్ట్ 01 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. భారతీయ న్యాయ సంహిత బి ఎన్ ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు డీజే, డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపురామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్స్ వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పని సరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు జూలై 01 నుండి ఆగస్ట్ 01 వరకు కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. భారతియ న్యాయ సంహిత బి ఎన్ ఎస్ %దీమీ% 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో సిటి పోలీస్ యాక్ట్ అమలు రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ల పరిధిలో రామగుండం పోలీస్ కమీషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (%ఋ% )నుండి (%ట ), 22 (2) (ఛ%) అండ్ ( %ఎ%), 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 %చీశీ ×ు% ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం జులై 01 ఉదయం 6:00 నుండి ఆగస్ట్ 01 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది. అని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటన లో తెలిపారు. రామగుండం కమీషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము, శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహాకారం అందించాలని పోలీస్ కమీషనర్ సూచించారు.

## అనిశా అధికారులకు పట్టుబడిన హైమనపాసం ఆస్తి పన్ను విభాగంలోని సీనియర్ అసిస్టెంట్ అయిన ఎం. సునిత

**తొవ్వ : 1 జులై,ఎల్బీనగర్ ప్రతినిధి**



పూర్తి వివరాల్లోకి వెళితే ఫిర్యాదుదారునికి సంబంధించిన ఆస్తి మ్యుటేషన్ ప్రక్రియను ప్రారంభించడానికి, దస్తావేజును ప్రాసెస్ చేయడానికి మరియు ఇంటి ఆస్తిని పరిష్కరించడానికి అధికారికంగా సహాయం చేసేందుకు వారి నుండి రూ.30,000/- లంచం తీసుకుంటూ తెలంగాణ అనిశా అధికారులకు పట్టుబడిన హై.మ.న.పా.సం., మూసాపేట సర్కిల్-23 ఆస్తి పన్ను విభాగంలోని సీనియర్ అసిస్టెంట్ అయిన - ఎం. సునిత.ఒకవేళ ఏ ప్రభుత్వ సేవకుడు అయినా లంచం అడిగినట్లయితే ప్రజలు దయచేసి తెలంగాణ అవినీతినిరోధకశాఖ వారి టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు డయల్ చేయండిఅని. అంతే కాకుండా వివిధ సామజిక మధ్యమాలయిన వాట్సాప్ (9440446106) ఫేస్ బుక్ (%Telangana ACB%), m¿ùà (@%TelanganaACB%) మరియు వెబ్ సైట్ ( %acb.telangana.gov.in% ) ద్వారా కూడా తెలంగాణ అనిశా ను సంప్రదించవచ్చును అనిఫిర్యాదుధారుల / బాధితుల వివరములు గోప్యంగా ఉంచబడును అని అధికారులు తెలిపారు.

## హైదరాబాద్‌లోని బాలానగర్లో రోడ్డు ప్రమాదం.. పోలీసు అధికారికి తీవ్ర గాయాలు

**తొవ్వ : 1 జులై,ఎల్బీనగర్ ప్రతినిధి**



రోడ్డు ప్రమాదంలో పోలీసు అధికారికి తీవ్ర గాయాలు అయ్యాయి.హైదరాబాద్‌లోని బాలానగర్ ఫ్లైఓవర్‌పై చోటు చేసుకున్న ఘటన.ఒక ప్రమాదం విషయంలో పంచనామా చేస్తుండగా.. సబ్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశంను ఢీకొట్టిన డీసీఎం.ఈ ఘటనలో వెంకటేశం ఎడమ కాలుకి ఫ్రాక్చర్.. చికిత్స కోసం వెంటనే యశోద ఆసుపత్రికి తరలింపు.ప్రస్తుతం చికిత్స పొందుతున్న సబ్ ఇన్‌స్పెక్టర్.. ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపిన వైద్యులు.

## వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని నెల్లికల్ ఎత్తిపోతల పథకం పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు**



**తొవ్వ,జులై 1 నల్గొండ:**
నల్గొండ జిల్లా, తిరుమలగిరి సాగర్ మండలం, నెల్లికల్ లో నిర్మిస్తున్న నెల్లికల్ ఎత్తిపోతల పథకం పంపు హౌస్, పైప్ లైన్ నిర్మాణ పనులను తనిఖీ చేశారు. వర్షం వల్ల పనులు ఆగిపోకుండా ముందే పూర్తి చేసే విధంగా ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు, ప్రాజెక్టు ఏజెన్సీ చర్యలు తీసుకోవాలని, అదే సమయంలో కార్మికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని పనులు పూర్తి చేయాలని కలెక్టర్ చెప్పారు. ప్రెషర్ మెయిన్ కు సంబంధించి భూసేకరణ అవార్డు పాస్ చేయడమే కాకుండా, చెల్లింపులు సైతం చేయడం జరుగుతున్నదని, ఈ పని సైతం త్వరగా పూర్తి చేయాలన్నారు .గ్రావిటీ మెయిన్ కు సంబంధించి సర్వేను వ్వేగవంతం చేయాలన్నారు కాగా నాగార్జునసాగర్ ప్రాజెక్టు జలాల ఆధారంగా తిరుమలగిరి సాగర్ మండలం లోని గ్రామాలు, మరికొన్ని గ్రామాలు కలిపి మొత్తం 11 గ్రామాలలో ని 24624 ఎకరాలకు సాగునీరు అందించేందుకు ఉద్దేశించి చేపట్టిన నెల్లికల్ ఎత్తిపోతల పథకం పనులు శరవేగంగా నడుస్తున్నాయి. ఈ పనుల్లో భాగంగా పంప్ హౌస్, పైపులైన్ పనులు కొనసాగుతున్నాయి. గ్రావిటీ మెయిన్ సర్వే పనులు నడుస్తుండగా, ప్రెస్సర్ మెయిన్ కు సంబంధించి భూసేకరణ పూర్తయింది మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ప్రాజెక్టు డిప్యూటీ ఇంజనీర్ సీతారాం, అసిస్టెంట్ ఇంజనీరు రవి, పెద్దఊర తహసిల్దార్ శ్రీనివాస్, ఏజెన్సీ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు

## ప్రభుత్వ వైద్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన సిపిఎం శ్రేణులు

**తొవ్వ,గార్ల జులై 01బీ**



ప్రజలకు ప్రభుత్వ వైద్యాన్ని చేరువ చేయడంలో వైద్యుల పాత్ర కీలకమని వారి కృషితోనే ప్రభుత్వ వైద్యం ప్రజలకు అందుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె. శ్రీనివాస్, సిపిఎం మండల కార్యదర్శి ఎ. సత్యవతి లు అన్నారు. డాక్టర్స్ డే ను పురస్కరించుకొని సిపిఎం అధ్వర్యంలో స్థానిక సిహెచ్ సి ఆస్పత్రిలో వైద్యులు హన్మంతరావు, అన్నపూర్ణ, సాయి లక్ష్మి లను శాలువా లు కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రభుత్వ వైద్యాన్ని మరింతగా ప్రజలకు చేరువగా చేసేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో సిపిఎం నాయకులు, కార్యకర్తలు వి.వెంకటేశ్వర్లు, ఎ.రామకృష్ణ, ఎస్.నాగరాజు, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

# అధికారంలోకి రావడమే మా ప్రధాన ఎజెండా...

## పార్టీలో కొత్త, పాత పంచాయితీ లేదు అందరూ మా కుటుంబమే

## నూతన అధ్యక్షుడిగా అధికారికంగా ప్రకటించిన శోభా కరంద్లాజే



### టీ బీజేపీ కొత్త చీఫ్ రామచందర్రావు కీలక వ్యాఖ్యలు

**తొవ్వ డెస్క్ , జులై 01:**

బీజేపీలో కొత్త, పాత అనే తేడా లేదని, బిడ్డ పుట్టగానే కుటుంబ సభ్యులు అయినట్టు, పార్టీలో చేరగానే వారంతా పార్టీ కుటుంబ సభ్యులేనని తెలంగాణ బీజేపీ నూతన అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు అన్నారు. కలి సికట్టుగా అందరితో కలిసి పనిచేస్తా నని, బీజేపీని అధికారంలోకి తీసుకొ స్తానని చెప్పారు. ఇవాళ మన్నెగూడలో నిర్వహించిన కార్యక్రమంలో రామచంద్రావు కు నియామక పత్రం అందజేశారు. అనంతరం కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నుంచి రామచందర్ రావు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రామ చంద్రావు మాట్లాడుతూ.. తాను పేరుకే అధ్యక్షుడినని కానీ తానెప్పటికీ కార్యకర్తను, మీ సేవకుడినేనని అన్నారు. కార్యకర్తలే మా పార్టీకి నిజమైన సారథులని చెప్పారు. అందరి ఆశీస్సులతో ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికవడం ఆనందంగా ఉందన్నారుబీజేపీ మాస్ కేడర్ పార్టీ అని, సిద్ధాంత బలమున్న పార్టీ. కలిసికట్టుగా గొల్లకొండ కోటపై కాషాయ జెండా ఎగరేద్దామని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజలంతా బీజేపీవైపు చూస్తున్నారని, పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని చెప్పారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ వాట్సాప్ వర్సి టీలను పెట్టుకుని ఫేక్ న్యూస్ ను ట్రోలింగ్ చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.అధ్యక్షులుగా ఎవరు ఉన్నా బీజేపీ పార్టీకి కార్యకర్తలే నిజమైన నా యకులు అని కేంద్రమంత్రి కిషన్రెడ్డి అన్నారు. ఇంతకాలం సమిష్టి గా పని చేశామని ఇకపై కూడా పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ అసెంబ్లీపై కాషాయజెండా ఎగరవేయడమే ఏకైక లక్ష్యం పేర్కొన్నారు

## భూ భారతి దరఖాస్తులు సమగ్ర పరిశీలన.....

### రెవెన్యూ శాఖ మంత్రిపొంగులేటిశ్రీనివాసరెడ్డి

**తొవ్వ డెస్క్ :**

రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ప్రతి దరఖాస్తుపై సమగ్రంగా పరిశీలించి న్యాయమైన వాటిని సాను కూలంగా పరిష్కరించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు.



ప్రతి దరఖాస్తుపై సరైన విచారణ జరపాలని, సంబం ధిత వ్యక్తులకు నోటీ సులు జారీ చేయాలని, అవసరమైన డాక్యుమెంట్లు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఆధారాలన్నింటినీ ఒకే డాక్యు మెంట్ భూభారతి పోర్టల్లో అప్లోడ్ చేయాలని అధికా రులకు సూచిం చారు. తిరస్కరణకు గురైన దరఖాస్తులకు కారణాలను లిఖి తపూర్వకంగా దరఖాస్తుదారులకు అందించాలన్నారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులపై ఇవాళ మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ.. 594 మండలాల్లో 10,226 రెవెన్యూ సదస్సులు నిర్వహిం చామని, ఇందులో 8,27,230 దరఖ కాస్తులు వచ్చాయన్నారు. ఇప్పటి వరకు 7,98,528 దరఖాస్తులను డేటా ఫార్మాట్లో భూభారతి పోర్టల్లో నమోదు చేశామన్నారు. మిగిలిన వాటిని కూడా ఒకటి రెండు రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. దశాబ్ద కాలంగా పెండింగ్ లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో ఏప్రిల్ 17వ తేదీ నుంచి జూన్ 20వ తేదీ వరకు దశల వారీగా రెవెన్యూ సదస్సులను నిర్వహించామన్నారు. సర్వే నెంబర్లలో లోపాలు పీపీబీ, ఆర్వోఆర్. నాలా, ఆర్ఎస్ఆర్ సవరణ, అప్పీల్స్, కోర్టు కేసులు, పోడు భూములు వంటి 30 రకాల భూ సమస్యలపై 8.27 లక్షల దరఖాస్తులు వచ్చాయన్నారు.రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తే ధరణి పోర్టల్ మూలంగా రైతాంగం సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలిసిందని మంత్రిఅన్నారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన స్వార్థపూరితమైన ఆర్ఎఆర్ చట్టం 2020 వల్ల ఇబ్బందులు పడిన తెలంగాణ ప్రజానీకానికి భూభారతి చట్టం ద్వారా విముక్తి కల్పిస్తామన్నారు. కింది నుంచి పైస్థాయి వరకు మొత్తం రెవెన్యూ యంత్రాంగం ప్రత్యేక ఎజెండాగా తీసుకొని సమస్యల పరిష్కారా నికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రైతుల సంతోషమే ధ్యేయంగా పనిచేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వంలో వారికి ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని, అంకితభావంతో సానుకూల దృక్పథంతో ఈ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని మంత్రి పొంగులేటి అధికారులకు సూచించారు.

## రాష్ట్ర బడ్జెట్లో విద్యకు 20 శాతం కేటాయించాలి.

## పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించాలి.

### ప్రైవేట్ విద్య 20శాతం మించొద్దు విద్యాధికుల సలహాలు తీసుకోవాలి

మావోయిస్టు పార్టీ నేత జగన్ పేరుతో లేఖ

**తొవ్వ ,భద్రాద్రి కొత్తగూడెం , జులై 01:**



విద్యారంగ నిపుణులు ఎంత మొత్తుకున్నా ప్రభుత్వం బడ్జెట్ లో విద్యారంగా నికి 5శాతమే కేటాయిస్తుందని, దాన్ని కనీసం 20శాతానికి పెంచాలని మావోయిస్టు పార్టీ ఆయన పేరుతో మంగళవారం ఓ లేఖ విడుదల చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కనీస చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఎన్నికల సమయంలో అనేక హామీలిస్తూ అధికారంలోకి రాగా విస్మ రిస్తున్నారని ఆరోపించారు. విద్య అంగట్లోనేత జగన్ డిమాండ్ చేశారు. ఈ మేరకుసరుకై పేదలకు కొనుగోలు వస్తువుగా మారిం దన్నారు. జనాభా పెరుగుదలకు తగినట్లుగా పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయా లను పెంచకపోవడం వలన విద్య ప్రైవేట్రం గం ద్వారా కొనుక్కోవాల్సి వస్తుందన్నారు. పాలకులు ప్రభుత్వ విద్యను ఉద్దేశ్యపూర్వ కంగా నిర్లక్ష్యం చేస్తూ విద్యా వ్యాపారాన్ని అభివృద్ధి చేయడానికి పోటీ పడుతున్నారని తెలిపారు. రాజకీయ నాయకులు సొంతంగాపాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయా లను ఏర్పాటు చేస్తూ పెద్దఎత్తున వ్యాపారం చేస్తున్నారన్నారు. విద్యా వ్యాపారం చేస్తున్న అవకాశం ఉండకూడదన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థలు వ్యాపారం చేసుకోవడానికి ఫీజ్ రీయింబర్స్ మెంట్ ఏర్పాటు చేసి ప్రభుత్వ విద్యాసంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోవారికి ప్రజాప్రతినిధులుగా పోటీ చేసేపించారు. ఫీజ్ రీయింబర్స్ మెంట్ గాకుండా విద్యార్థుల అవసరాలకు తగ్గట్టుగా ప్రభుత్వ విద్యాసంస్థలు ప్రారంభించాలన్నారు. ముఖ్యంగా ఇంజినీరింగ్, మెడికల్, డిగ్రీ, పీజీ విద్యాసంస్థలకు తక్షణమే ప్రభుత్వం నూతన భవనాలు నిర్మించి శాస్త్రీయ, ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ఉపయోగపడే కొత్త కోర్సులతో పాఠ్యాంశాలు రూపొందించాలనిసూచించారు. విద్య 80శాతం ప్రభుత్వ నియం మించకుండా చూడాలన్నారు. ప్రస్తుతం త్రణతో కూడి ప్రైవేటు విద్య 20 శాతం ప్రభుత్వ విద్య అవకాశాలు పొందుతున్న వారు 31శాతమైతే ప్రైవేట్ విద్య అవకాశాలు పొందుతున్న వారు 69శాతం ఉన్నారన్నారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ మనువాదులు చేస్తున్న ఎన్ఎస్ఈపీ ప్రతిపాదనలను ఎండగట్టాలని, రద్దు చేసుకునే వరకు ఉద్యమాలు చేయాలని పిలు పునిచ్చారు. ప్రభుత్వ విద్య బలోపేతానికి ఆకునూరు మురళి, కోదండరాం, అద్దంకి దయాకర్, మహ్మద్ రియాజ్ వంటి వారితో సీఎం రేవంత్ రెడ్డి సంప్రదింపులు చేయాలనిసూచించారు.

## మైత్రి మల్టీస్పెషల్టి హాస్పిటల్ ఘనంగా డాక్టర్స్ డే....

**తొవ్వ ,ప్రతినిధి ,జులై 01:**



మహబూబాబాద్ లోని మైత్రి మల్టీస్పెషల్టి హాస్పిటల్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం నిర్వహించారు. ఇందులో భాగంగా డాక్టర్ బాలునాయక్, డాక్టర్ కుమార్, డాక్టర్ హేమంత్, డాక్టర్ నాగార్జున్ రెడ్డి, డాక్టర్ సైదా అలీ లను మైత్రి మల్టీస్పెషల్టి హాస్పిటల్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో గూడూరు మాజీ జెడ్పిటిసి సుచిత్రబాలునాయక్ సన్మానించారు.

## సంగారెడ్డి జిల్లా సిగాసి కెమికల్ ఫ్యాక్టరీ లో మరణించిన కుటుంబాలకు కోటి రూపాయలు ఎక్స్ గ్రేసీయా ఇవ్వాలి.

### నాణ్యత పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన కెమికల్ ఫ్యాక్టరీని సీజ్ చేయాలి.. .

ఐ కృష్ణ. ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర నాయకులు కామ్రేడ్ హాలవత్ లింగన్న జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ పర్వత కోటేష్

తొవ్వ ,ప్రతినిధి ,జులై 01:




సంగారెడ్డి జిల్లా పాశ మైలారం లో భవనం కూలి 37 మంది కార్మికులు మరణించారు మరి కొంత మంది కార్మికులు క్షత గాత్రులైనారు దీనికంతటికి ప్రభుత్వ నిర్లక్ష్యమే ప్రధాన కారణంగా భావించాలని అట్టి ఫ్యాక్టరీ పై అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈరోజు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని వివేకానంద సెంటర్ లో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు కామ్రేడ్ హాలవత్ లింగన్న జిల్లా అధ్యక్షులు పర్వత కోటేష్ లు మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలోని సీగా సి కెమికల్ ఫ్యాక్టరీ లో 37 మంది కార్మికులు మరణించారు దీనికి ప్రధాన కారణం ఆ ఫ్యాక్టరీ పై అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే నని తగిన జాగ్రత్తలు తీసుకోక పోవడం వలన 37 మంది కార్మికులు మరి కొంతమంది కార్మికుల క్షత గతులు కావడానికి ప్రధాన కారణం అయ్యారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి మరణించిన కుటుంబాలకు కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా తో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సౌకర్యం కల్పించాలని వారినీ ఆర్థికంగా ఆదుకోవాలని ప్రమాదానికి కారణమైన సిగా సి కెమికల్ ఫ్యాక్టరీ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు పెట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి జబ్బర్ కోశాధికారి తెలబోయిన లక్ష్మయ్య జిల్లా నాయకులు తెల బోయిన కృష్ణ సురేష్ లింగన్న జయశంకర్ వేణుగోపాల్ వెంకటేశ్వర్లు శ్రీను తదితరులు పాల్గొన్నారు.